



సిద్దిపేట మార్కెట్‌లో బతుకమ్మ పూలు కొనుగోలు చేస్తున్న ప్రజలు



సిద్దిపేటలో బంతి పూలు అమ్ముతున్న రైతులు

# సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లు పూర్తి

- బంతి పూలు కిలో రూ.80 నుంచి రూ.100
- కోమటి చెరువు ముస్తాబు
- ఫ్లడ్ లైట్ల ఏర్పాటు, తాగునీరు, వైద్యం సదుపాయాల కల్పన
- పోలీసుల ఆధ్వర్యంలో భారీ బందోబస్తు

సిద్దిపేట, అక్టోబర్ 21 : సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లు పూర్తి చేశారు. తెలంగాణ ఆడబిడ్డల పండుగ బతుకమ్మ ఎంగిలి పూలతో మొదలై.. ఎనిమిది రోజులుగా అంగరంగ వైభవంగా జరుపుకొన్నారు. తొమ్మిదో రోజు దుర్గాష్టమి (ఆదివారం) నేడు సద్దుల బతుకమ్మకు సంబురాలకు సిద్ధమయ్యారు. సిద్దిపేట నియోజకవర్గంలోని సిద్దిపేట రూరల్, సిద్దిపేట అర్బన్, సిద్దిపేట మున్సిపల్, నంగునూరు నారాయణరావుపేట, చిన్నకోడూరు మండలాల్లో సద్దుల బతుకమ్మ పండుగ ఆడపడుచులు ఘనంగా జరుపుకోనున్నారు. సిద్దిపేటలో సద్దుల బతుకమ్మ పండుగ కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. పట్టణంలోని కోమటి చెరువు ముస్తాబైంది. పట్టణంలోని ఎర్ర చెరువు, మచ్చవానికుంట, గాడిచర్లపల్లి కళ్లకుంట, నరసాపురం చెరువు, రంగధాంపల్లి చెరువుల వద్ద అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా చెరువుల వద్ద భారీ కేడ్లు ఏర్పాటు చేశారు. గజ ఈతగాళ్ల ఏర్పాటు చేశారు.

### పూలకు గిరాకీ

బతుకమ్మ పండుగకు మార్కెట్‌లో పూలకు గిరాకీ ఏర్పడింది. సిద్దిపేటలోని రైతుబజార్, పాత మార్కెట్, గాంధీచౌక్‌లో తంగేడు, గునుకపూలు, పట్టు గుచ్చుల పూలు, బంతి, చామంతి, రకరకాల పూలను అమ్ముతున్నారు. బంతి పూలు కిలో రూ.80 నుంచి రూ.100, పట్టుగుచ్చుల పూలు రూ.100కు 5కట్టలు, గునుక పూలు రూ.5లకు ఒక కట్ట చొప్పున అమ్ముతున్నారు.

### ఎల్లమ్మ చెరువు కట్టపై ఏర్పాట్లు పూర్తి

హుస్నాబాద్, అక్టోబర్ 21 : హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు కట్టపై బతుకమ్మ పండుగ నిర్వహణ ఏర్పాట్లు పూర్తయ్యాయి. మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న, కమిషనర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. కట్టపైకి సుమారు 10నుంచి 15వేల మంది చేరుకొని బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొనే అవకాశం ఉన్నందున అందుకు తగిన ఏర్పాట్లు చేశారు. కట్టపై ఫ్లడ్ లైట్ల ఏర్పాటుతో పాటు తాగునీరు, వైద్య సదుపాయాలు కల్పిస్తున్నారు. మినీ ట్యాంక్‌బండ్ సుందరీకరణలో భాగంగా ఇప్పటికే కట్టపై పలు పనులు పూర్తయినందున చెరువు కట్ట చూపరులను ఆకట్టుకుంటున్నది. చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేయడానికి ఏర్పాటుచేసిన మెట్లకు రంగులు వేయడంతో అందంగా తయారైంది. బతుకమ్మ ఆడే స్థలంలో ప్రత్యేకంగా బతుకమ్మ విగ్రహాలను ఏర్పాటు చేశారు. పండుగ రోజునే వీటిని ఆవిష్కరించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఆదివారం సాయంత్రం 4గంటల నుంచి రాత్రి 10గంటల వరకు ఎల్లమ్మ చెరువు కట్టపై బతుకమ్మ వేడుకలు జరగనున్నాయి. సీఐ ఎర్రల కిరణ్ ఆధ్వర్యంలో భారీబందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.



హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు కట్టపై ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేసి కట్టను చదును చేయిస్తున్న కార్మికులు



ఎల్లమ్మ చెరువులోకి దిగేందుకు నిర్మించిన మెట్లకు రంగులు వేస్తున్న కార్మికులు

## దుర్గామాతకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

బెజ్జంకి, అక్టోబర్ 21 : మండలంలోని గుండారంలోని ఫ్రెండ్స్ యూత్, గ్రామస్తులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ శనివారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవీనవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఆయన వెంట స్థానిక నాయకులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## గజ్వేల్ దవాఖానలో చిన్నపిల్లల 108 వాహనం

గజ్వేల్‌అర్బన్, అక్టోబర్ 21 : గజ్వేల్ ప్రభుత్వ జిల్లా దవాఖానలో చిన్నపిల్లల 108అంబులెన్స్ శనివారం అందుబాటులోకి వచ్చింది. నవజాత శిశువులకు ప్రథమ చికిత్స నిర్వహించేందుకు అంబులెన్స్‌లో వసతులు ఏర్పాటు చేశారు. అవసరమైన వారు సెల్‌నంబర్ 9502194194, 108 నెంబర్లకు ఫోన్ చేయాలి.

## ఫుట్‌బాల్ మ్యాచ్ ప్రారంభం

సిద్దిపేట, అక్టోబర్ 21 : సిద్దిపేటను మంత్రి హరీశ్‌రావు క్రీడాహబ్‌గా తయారు చేశారని మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేర్గు రాజనర్సు అన్నారు. శనివారం సిద్దిపేటలోని ఫుట్‌బాల్ స్టేడియంలో సిద్దిపేట–నిజామాబాద్ టీమ్‌ల మధ్య జరిగిన ఫ్రెండ్లీ ఫుట్‌బాల్ మ్యాచ్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో అక్బర్, పల్లె వెంకట్ పాల్గొన్నారు.

## హైందవ ధర్మపరిరక్షణకు అందరూ పాటుపడాలి



గజ్వేల్‌లో వేంకటేశ్వరస్వామి కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

గజ్వేల్ అర్బన్, అక్టోబర్ 21 : హైందవ ధర్మపరిరక్షణకు పాటుపడాలని అఖిల భారత హనుమాద్దీక్షా పీఠాధిపతి దుర్గాప్రసాద్ స్వామీజీ అన్నారు. టీటీడీ ఆధ్వర్యంలో 2024 జనవరి 21న తిరుపతిలోని వెంకటేశ్వర యూనివర్సిటీ ప్రాంగణంలో నిర్వహించనున్న కోటి హనుమాన్ చాలీసా పారాయణ ప్రచారంలో భాగంగా టీటీడీ ప్రచారరథం శనివారం గజ్వేల్‌కు చేరుకున్నది. దీనిలో భాగంగా కోలాభిరాం గార్డెన్స్‌లో వేంకటేశ్వర కల్యాణం, ఆంజనేయ స్వామికి మన్యుసూక్త అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాద్దీక్షా పీఠాధిపతి దుర్గాప్రసాద్ స్వామీజీ విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. లోకకల్యాణార్థం తిరుమలలో 2024 జనవరి 21న టీటీడీ, హనుమాద్దీక్షా పీఠం సంయుక్త ఆధ్వర్యంలో కోటి హనుమాన్‌చాలీసా పారాయణం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కుటుంబ సమేతంగా సంకల్పం చెప్పుకుని ప్రతినిత్యం హనుమాన్‌చాలీసా పారాయణ చేయాలని పిలుపునిచ్చారు.



జగన్ మోహన్ రావును సన్మానిస్తున్న సిద్దిపేట క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులు

## హెచ్‌సీఏ అధ్యక్షుడిని కలిసిన జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులు

సిద్దిపేట, అక్టోబర్ 21 : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన ఎ.జగన్‌మోహన్‌రావును జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి కె.మల్లికార్జున్, సభ్యులు జమ్మఖాన్ శనివారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపి శాలువాతో సత్కరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE
★Hyd., బాలానగర్ మండలం, ద్వారకామాయి ఆఫీసర్స్ కాలనీలో 300 Sq.yds. ఓపెన్ ప్లాట్ W/F (45'x60), పక్కా టైటిల్, LRS 6 నెలలు టైమ్, డైరెక్ట్ ఓనర్. Cont: 9441922102.
NT-081

BUSINESS OFFER
★ప్రముఖ కంపెనీలో.. ఇన్వెస్ట్‌మెంట్ పార్ట్‌నర్‌గా నెలకు మీ పెట్టుబడిపై 10% డివిడెండ్, ప్రతిరోజు ఆదాయం, 24/7 any time బ్యాంక్ ద్వారా విత్ డ్రా. Free ట్రైనింగ్: 9392870811.
NT-318050

KIDNEY STONES
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం॥, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

WANTED
★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో॥ + వ॥ + జీతం: 15–22 వేలు. ఏజెంట్లకు 5000/– కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
సిద్దిపేట/గజ్వేల్/హుస్నాబాద్/మెదక్ : 80966 77663
సంగారెడ్డి/జహీరాబాద్/నారాయణఖేడ్ : 9182777658
పటాన్‌చెరు : 80966 77657